TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 102 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.06.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు ప్రాధాన్యత




జూబ్లీహిల్స్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించిందని, తెలంగాణ ప్రభుత్వం సిరాజ్, నికత్ జరీన్‌కు డీఎస్పీగా, అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇచ్చిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వచ్చిన ఇబ్బందేంటని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం షేక్‌పేట్ డివిజన్‌లోని పారామౌంట్ కాలనీలో రోడ్ షో, యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వరకు జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో సీఎం ప్రసంగించారు. 'జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలకు బీజేపీ, బీఆర్ఎస్ కారణం. మేం రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం.

హైదరాబాద్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు? నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కొడంగల్‌లో నేను మూడు సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. ప్రధాని మోడీ, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే.. కేసీఆర్ ప్రతిసారీ కేంద్రంలో మోడీకి మద్దతు ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోంది. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోంది. జూబ్లీహిల్స్‌లో కేసీఆర్, మోడీ ఒక వైపు.. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, అసదుద్దీన్ మరోవైపు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేండ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా?" అని సీఎం ప్రశ్నించారు.

సినిమా పరిశ్రమకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వాలు సినిమా పరిశ్రమకు అండగా నిలబడ్డాయని సీఎం చెప్పారు. "కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉన్నా నంది అవార్డులు ఇవ్వలేదు. మా ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఇచ్చింది. కేటీఆర్ సినిమా హీరోలతో తిరిగాడు కానీ సినిమా కార్మికులను పట్టించుకోలేదు. మేము సినిమా కార్మికులకు ఆరోగ్య బీమా కల్పిస్తాం. వారి పిల్లల కోసం స్కూల్ ఏర్పాటు చేస్తాం. మాగంటి గోపి సతీమణిని గెలిపించాలని కేటీఆర్, హరీశ్‌రావు సెంటిమెంట్ పేరుతో తిరుగుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి.. కాంగ్రెస్‌ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నాయి. కాళేశ్వరంపై సీబీఐ ఎందుకు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ చేయలేదు.

కిషన్‌రెడ్డి ముందు మోడీ ఇంటికి వెళ్లి గజదొంగ కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదో అడుగు? కిషన్‌రెడ్డి.. నీకు ఎవరూ భయపడరు.. కేసీఆర్‌నే ఓడించి ఫామ్‌హౌస్‌కి పంపాం.. బీజేపీ, బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టాలి. నవీన్ యాదవ్ విజయం సాధిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. నవీన్ యాదవ్‌కి 30 వేల మెజార్టీ ఇవ్వాలి" అని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్, కొండా సురేఖ, అజారుద్దీన్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, ఎంపీ అనిల్ యాదవ్, ఎంఐఎం ఎమ్మెల్యే, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలివ్వలేం - విదేశాలకెళ్లండి




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అంచనాల ప్రకారం కేంద్రంలో 28 శాతం అంటే దాదాపు 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేసేందుకు మోడీ సర్కార్ సిద్ధంగా లేదు. ప్రయివేటీకరణ మంత్రంతో, కార్పొరేట్ల అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వం సర్కారు కొలువుల భర్తీని వృధా ఖర్చుగా భావిస్తోంది. నిరుద్యోగుల మధ్య పోటీని పెంచి, ప్రయివేటు సంస్థలకు మేథస్సును చౌకగా అందించేందుకు శాయశక్తులా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోంది. తాజాగా దేశంలోని నిరుద్యోగ యువతకు విదేశాలనే ఎండమావుల్ని చూపుతూ, 1983 నాటి ఇమ్మిగ్రేషన్ చట్టానికి ప్రత్యామ్నాయంగా కొత్తగా 'విదేశీ మొబిలిటీ సౌలభ్యం మరియు సంక్షేమ ముసాయిదా చట్టం-2025'ను తీసుకొచ్చింది.

ఈ చట్టంలో అన్నీ లొసుగులే ఉన్నాయి. విదేశీ వ్యవహారాలశాఖ వెబ్‌సైట్‌లో ఈ ముసాయిదా చట్టం డ్రాఫ్ట్‌ను పెట్టి, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 7వ తేదీ లోపు మెయిల్‌కు లేదా పోస్ట్ ద్వారా పంపాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ముసాయిదా చట్ట రూపకల్పనపై స్టేక్ హోల్డర్లతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరపలేదు.కార్మిక సంఘాలతో చర్చించలేదు. నిరుద్యోగ యువతీయువ కులతో మాట్లాడలేదు. అఖిలపక్ష సమావేశాల ఊసే లేదు. రాజకీయపార్టీల సలహాలు, సూచనలు స్వీకరించలేదు. అంతా ఏకపక్షమే. "మేం వెబ్‌సైట్‌లో పెట్టాం చూస్తే చూడండి లేకుంటే లేదు" అనే నిర్లక్ష్యధోరణితో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించింది. మోడీ విదేశీ పర్యటనలు, పత్రికా ప్రకటనలకోసం వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, ఈ చట్టంపై ప్రచారం కోసం ఒక్కరూపాయి కూడా వెచ్చించలేదు. వెబ్‌సైట్‌లో ముసాయిదా చట్టాన్ని పెట్టేసి సైలెంట్ అయిపోయింది.

జెన్‌జెడ్ భయం..

ప్రపంచ వ్యాప్తంగా జెన్‌జెడ్ ఉద్యమాలు (జనరేషన్-జెడ్-1997-2012 మధ్య జన్మించిన తరం) తీవ్రమౌతున్న విషయం తెలిసిందే. భారతదేశంలో కూడా ఈ తరహా ఆందోళనలు పెరుగుతున్నాయి. దీన్ని గమనించిన కేంద్రం ప్రభుత్వ వైఫల్యాలపై వ్యతిరేకత తగ్గించుకోవడం కోసం 'విదేశీ కొలువు' అనే నినాదాన్ని తలకెత్తుకొంది. దానిలో భాగంగానే విదేశీ మొబిలిటీ చట్టాన్ని తెస్తున్నట్టు మేధావులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు ఉన్న సానుకూల అంశం ఇక్కడ ఎక్కువ సంఖ్యలో యువ కార్మికులు ఉండటమే. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వారికి సరిపడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించలేక పోతున్నది. దీంతో దేశంలో చాలా మంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. వీరిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం.

దీనికోసం గడచిన ఆరేండ్లలో భారతదేశం యూరప్, ఆసియా దేశాలతో సుమారు 20 కార్మిక ఒప్పందాలు కుదుర్చుకుంది. జపాన్, జర్మనీ, ఫిన్లాండ్, తైవాన్ వంటి దేశాలు కార్మిక లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆయా దేశాల్లో ఉన్న డిమాండ్‌ను బట్టి పలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి అక్కడకు పంపుతామని ముసాయిదా బిల్లులో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏడాదికి 7 లక్షల మందిని విదేశాలకు పంపుతున్నది. 2030 నాటికి ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలని నిర్ణయించుకున్నారు. దీనివల్ల యువతరం ఉపాధి కోసం విదేశాలకు వలసలు వెళ్లిపోతుంది. ఆత్మనిర్భర్ భారత్ అంటూ స్వదేశంలో ప్రచారం చేస్తున్న ప్రధాని మోడీ దేశం లోని యువతను విదేశాలకు వలస కార్మికులుగా పంపాలని ప్రయత్నించడం గమనార్హం!

అభ్యంతరాలు ఇలా పంపాలి

భారత విదేశాంగ మంత్రిత్వశాఖ విడుదల చేసిన 'విదేశీ మొబిలిటీ సౌలభ్యం మరియు సంక్షేమ ముసాయిదా చట్టం-2025' పై అభ్యంతరాలు, సూచనలు అభిప్రాయాలను నవంబర్ 7వ తేదీలోపు పంపాలి. ఆన్‌లైన్ ద్వారా అయితే వెబ్‌సైట్‌కు పంపాలి. ఇ-మెయిల్‌లో మీ పూర్తి పేరు, ఉంటే సంస్థ పేరు, చిరునామా తెలపాలి. రాతపూర్వకంగా పంపాలనుకుంటే జాయింట్ సెక్రటరీ (ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ అఫైర్స్), మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నెల్ ఆఫైర్స్, రూం నెంబర్ - 509, అక్బర్ భవన్, చాణక్యపురి, న్యూఢిల్లీ - 110021 చిరునామాకు పంపాలి.

ముసాయిదా చట్టంలో లోపాలు

"మొబిలిటీ" అనే పదానికి అర్థమే అస్పష్టంగా ఉంది. ఇది కేవలం ఉద్యోగాలకు మాత్రమే సంబంధించిందా? లేక విద్యార్థులు, శిక్షణార్థులు, పరిశోధకులు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తారా? అనే ప్రశ్నకు సమాధానం లేదు.

నియామక సంస్థల నియంత్రణ లోనూ స్పష్టత లేదు. రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలపై లైసెన్సింగ్, పర్యవేక్షణ, రద్దు వంటి అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతల్ని స్పష్టంగా నిర్వచించలేదు. ఎవరి అధికారాలు ఏమిటనే విషయంపై స్పష్టత లేదు. పాత ఇమ్మిగ్రేషన్ చట్టంలోని రక్షణాత్మక వ్యవస్థల్ని తొలగించారు. 1983 చట్టంలో ఉన్న 'ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ రిక్వైర్డ్' (ఈసీఆర్) విధానం వల్ల వలస కార్మికులకు రక్షణ ఉండేది. కొత్త చట్టంలో ఆ వ్యవస్థనే పూర్తిగా మార్చేశారు. దీనివల్ల వేతన కార్మికులు మోసపూరిత నియామకాల బారిన పడే అవకాశం ఉంది.

వలసదారుల సంక్షేమ నిధిని ముసాయిదాలో ప్రస్తావించారు. కానీ ఆ సొమ్ము ఎక్కడి నుంచి వస్తుంది? దాని వినియోగం ఎవరి ఆధీనంలో ఉంటుంది? అర్హతలు ఏంటి? అనే ప్రశ్నలకు

సమాధానాలు లేవు.

'మొబిలిటీ రెగ్యులేటర్' అనే అధికారి పదవిని సృష్టించారు. ఆయన అధికార పరిమితి, బాధ్యతలు, సమన్వయ అంశాలపై స్పష్టత లేదు. రాష్ట్ర స్థాయి అధికారులు, విదేశాంగ మిషన్‌లతో ఆ అధికారి ఎలా పనిచేస్తారో వివరణ లేదు.

మహిళా వలసదారుల సమస్యలకు కొత్త చట్టంలో ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లో పనిచేసే మహిళా వలసదారులు అనేక వేధింపులు, దోపిడీలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు గురవుతున్నారు. ఈ చట్టంలో వారికోసం ప్రత్యేక విభాగమే లేదు.వలసదారుల న్యాయపరమైన హక్కులపై స్పష్టత లేదు. విదేశాల్లో మోసపోయిన కార్మికుడికి భారత ప్రభుత్వం ఎలాంటి న్యాయ సహాయం లేదా పరిహారం అందించాలనే విషయంలో స్పష్టమైన విధానం లేదు. సంక్షేమం పేరుతో పరిపాలనా నియంత్రణకే కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. వలసదారుల ఫిర్యాదుల పరిష్కా రానికి 'విదేశీ మొబిలిటీ ట్రిబ్యునల్' ఏర్పాటుపైనా అస్పష్టతే. ఆ ట్రిబ్యునల్ తీర్పులు చట్టపరంగా బైండింగ్‌గా ఉంటాయా? అప్పీల్ ఎలా వేయాలి? అనే స్పష్టత లేదు. వలసదారుల వివరాలు డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేస్తే, దాని గోప్యత, వినియోగ పరిమితులు, భద్రతా ప్రమాణాలను ప్రస్తావించలేదు. కొత్త చట్టం అమలు, పర్యవేక్షణ మొత్తం కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటుంది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సర్వేల టెన్షన్




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. మరోవైపు ఓటర్ల నాడిపై ఆయా ప్రయివేటు సంస్థలు చేస్తున్న సర్వేలు ప్రధాన పార్టీల్లో టెన్షన్ పుట్టిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టు తలపడుతుండగా, రోజుకో సర్వే పేరుతో వెలువడుతున్న నివేదికలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసి, తమకు అనుకూలంగా ఓట్లు దండుకునేందుకు పార్టీలు ఈ సర్వేలను ఒక అస్త్రంగా ప్రయోగిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రోజుకో సర్వే.. గందరగోళం

ఉపఎన్నికల బరిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే 'కేకే సర్వే', 'చాణక్య స్ట్రాటజీస్', 'సైదులు సర్వే', 'పల్స్ టుడే సర్వే' వంటి పలు సర్వేలు తెరపైకి వచ్చాయి. ఈ సర్వేలు ఒకదానికొకటి పూర్తి భిన్నమైన ఫలితాలను వెల్లడించాయి. పార్టీల వారీగా చేయించుకున్న సర్వేలని తెలుస్తున్నా.. అవే నిజమనే భ్రమలో మీడియాలో ప్రచారం అవుతున్నాయి.

కాంగ్రెస్ ఆగ్రహం.. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

కేకే సర్వే ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ.. కాంగ్రెస్ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి(ఆర్వో) అధికారికంగా ఫిర్యాదు చేశారు. మరో కాంగ్రెస్ నాయకుడు, ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ సైతం నకిలీ సర్వేలను అడ్డుకోవాలని కోరుతూ.. ఈసీకి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు డైరెక్షన్‌లోనే ఈ సర్వేను విడుదల చేశారని, ఓటర్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు ఆరోపించారు.

గందరగోళం సృష్టిస్తున్న సర్వే

కేకే సర్వేకు పోటీగా సైదులు సర్వే పేరుతో మరో నివేదిక సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సర్వే ఫలితాలు కేకే సర్వేకు భిన్నంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతుండటంతో, ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. అయితే, సర్వేలో సంబంధించిన పూర్తి వివరాలు.. ఎలా చేస్తున్నారనేది స్పష్టత లేదు. ఊహాగానాల ఆధారంగా నడుస్తోంది. పల్స్ టుడే పేరుతో సర్వే ప్రచారంలో ఉన్నప్పటికీ, ఆ సంస్థ జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సంబంధించి ఎలాంటి అధికారిక నివేదికనూ విడుదల చేసినట్టుగా ఆధారాలు లేవు. మొత్తం మీద రకరకాల సర్వేల ఫలితంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థులు, పార్టీల నాయకులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న సర్వేలను ప్రచారం చేసుకుంటూ, ప్రతికూల సర్వేలను ప్రత్యర్థుల కుట్రగా కొట్టిపారేస్తున్నారు. ఈనెల 11న జరగనున్న పోలింగ్ వరకు ఈ సర్వేల టెన్షన్ కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లో ప్రచారంలో ఉన్న చాలా సర్వేలు ఈసీఐ మార్గదర్శకాలను పాటించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

## హైదరాబాద్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో ఎవరు ఎంత అభివృద్ధి చేశారో దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. పదేండ్లలో బీఆర్ఎస్, రెండేండ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనుల గురించి మాట్లాడుకుందామని చెప్పారు. అప్పుడు చెత్త ఎవరో, సత్తా ఎవరిదో తెలుస్తుందన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్, గాంధీభవన్, జూబ్లీహిల్స్ ప్యాలెస్, అసెంబ్లీకైనా వచ్చి చర్చించడానికి తాను సిద్ధమని ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ ప్రగతి నివేదికను కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంలో రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. ఆయన తిట్టినా సీఎం కాబట్టి తాము గౌరవంగానే మాట్లాడుతామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో 42 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని వివరించారు. కాంగ్రెస్ కొత్తగా ఈ రెండేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేసిందా?, ఒక్క ఫ్లైఓవర్‌ను నిర్మించారా?అని ప్రశ్నించారు. కొత్త రోడ్ల సంగతి తర్వాత ఉన్నవి గుంతలమయం అయ్యాయనీ, వాటిని పూడ్చారా అని నిలదీశారు. హైదరాబాద్ ప్రజలు మళ్లీ వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. హైదరాబాద్‌లో చెత్త సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిందే బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. కేసీఆర్ కూడా సీఎంగా ఒక ప్రాంతాన్ని పర్యవేక్షించారని అన్నారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వేలాది స్వచ్ఛ ఆటోలను ప్రవేశపెట్టామని వివరించారు. ఇప్పుడు కనీసం ఒక్క ఆటోనైనా కొన్నారా?అని ప్రశ్నించారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు పొందామన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్ఎన్‌డీపీని ప్రారంభించామని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ హైదరాబాద్‌ను క్లీన్‌సిటీగా మారిస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిందని కేటీఆర్ అన్నారు. ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఒక్క ఇల్లైనా కట్టిందా?అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు కట్టకపోగా వేలాది ఇండ్లను హైడ్రా పేరుతో ఈ ప్రభుత్వం కూలగొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెరుగుతున్న గన్ కల్చర్

రాష్ట్రంలో పర్యావరణం, పచ్చదనాన్ని పెంచడం కోసం 16 వేల నర్సరీలను ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క నర్సరీ కూడా పెట్టకపోగా.. ఉన్న చెట్లను నరికేస్తున్నదని అన్నారు. రూ.10 వేల కోట్ల కోసం కక్కుర్తిపడి హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ ఉద్యోగాలను మూడు లక్షల నుంచి తొమ్మిది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో సీసీ కెమెరాలు పెట్టి కేసీఆర్ శాంతి భద్రతలను పెంచారని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిందన్నారు. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతున్నదని చెప్పారు.

ముస్లింల కోసం కాంగ్రెస్ హిందువుల కోసం బీజేపీ లేదని చెప్పారు. భారత్ లౌకిక దేశమనీ, ఎవరికి నచ్చిన మతంలో వారుంటారని వివరించారు. ఫార్ములా ఈ కార్ కేసులోనూ గవర్నర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. చార్జ్‌షీట్‌లో విషయం లేకపోవడం వల్ల దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని చెప్పారు. తాను లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమనీ, రేవంత్‌రెడ్డి కూడా సిద్ధమేనా?అని ప్రశ్నించారు. దీంతో ఎవరు దొంగో తేలిపోతుందన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్‌ను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లినందున ఈనెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి. జిల్లా కలెక్టర్ రాజార్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పక్కన ఎమ్మెల్యే పాయల్ శంకర్



సమావేశానికి హాజరైన ఆర్ – బి అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి (RUB), ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనాలు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా %=ఖదీ, =ాదీ% ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు తుది దశలో ఉన్నాయని వెల్లడించారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైల్వే అధికారులు మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలతో సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని తెలిపారు. మొత్తం రూ.94 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తికానుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభమవుతాయని, అవసరమైన భూసేకరణకు కూడా కేంద్రం నుంచే నిధులు అందనున్నాయని వివరించారు. రైతులు, విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మొదటిసారిగా పూర్తిగా కేంద్ర బడ్జెట్‌తో ఈ తరహా ప్రాజెక్టు నిర్మించబడటం గర్వకారణ మని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ సాంబశి వరావు, ఆర్ అండ్ బి అధికారులు నర్సయ్య, ఆర్ అండ్ బి విశ్రాంతి ఉద్యోగి రవీందర్ రెడ్డి రాజేశ్వర్, వెంకట వేణు, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నగేష్ ఇల్లు ముట్టడి.

## పోలీసులకు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తీవ్ర స్థాయిలో తోపులాట. పలువురికి గాయాలు.

## రూరల్ పోలీస్ స్టేషన్ రూరల్ పోలీస్ స్టేషన్.. తరలింపు పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తల నిరసన





మాజీ మంత్రి జోగు రామన్న ను తీసుకెళ్తున్న పోలీసులు ఉగ్రరూపం ధరించిన అదిలాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్న

పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదిలాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీ నగేష్ ఇల్లు ముట్టడికి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు.. మాజీమంత్రి జోగు రామన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఎంపీ నగేష్ ఇల్లు ఇంటి ముందు బైఠాయించారు.. స్థానిక పోలీస్ యంత్రాంగం అడ్డుకోవడంతో కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్దానం చోటు చేసుకోవా కార్యకర్తలకు పలువురికి తీవ్రంగా గాయపడ్డారు.. పోలీసులు జోగు రామన్న ని అడ్డుకోగా నినాదాలతో హొరెత్తించారు...

# జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులు ఆదేశించారు.


## ఈ మేరకు ఆయన బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య శాఖ, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణాలతో పాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉట్నూర్, బోథ్, బేల, గాదిగూడ వంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగైన వైద్యసేవల కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించే సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్ లోప అనీమియాతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, చికిత్సలు అందించాలని సూచిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ జరపాలని ఆయన సూచించారు. తల్లుల పోషకాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్యపరీక్షలు చేయించుకోకపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హీమోగ్లోబిన్ స్థాయిలు, ఆహారపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి హై రిస్క్ కేసుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీ తల్లిని గుర్తించి, సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వంటి విషయాల్లో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వైద్యులు అనంత్ రావు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ గల్లీల్లో - వెడ్మ బొజ్జు పటేల్

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ప్రజలకు నమస్కారం తెలియజేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్ , బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగరాలలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు . నవీన్ యాదవ్ నీ గెలిపిస్తే జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో అడుగడుగున అబివృద్ధి కనిపిస్తుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో ముందుకెళ్తోంది అని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆయన అన్నారు . ప్రచారంలో ఆయనకు స్థానిక కార్యకర్తలు , నాయకులు స్వాగతం పలికారు,కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# బాసరలో కార్తీక పౌర్ణమి ఉత్సవాల అంగరంగ వైభవం ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరాలు



హారతి తీసుకుంటున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పక్కన జిల్లా ఎస్పీ జానకి షర్మిల




గోదావరి నదిలో దీపం వెలిగిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతిమంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ASPలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కార్తీక మాస వేడుకలు......

## ఘనంగా నిర్వహించుకున్న అష్ట గ్రామస్తులు.....



అష్ట గ్రామంలో కార్తీక పౌర్ణమి వేడుకలు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

నిర్మల్ జిల్లా ముధోల్ నవంబర్ 5 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని ఆస్టా గ్రామంలో రామాలయంలోని కార్తీక మాసం పునస్కరించుకొని పౌర్ణమి సందర్భంగా మహిళలు భక్తులు పాల్గొని కోటి దీపాలు అర్చకులు కాట్ల ప్రసాద్, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక మాసం ప్రారంభం నుంచి నిత్యం ఆకాశ దీపాన్ని వెలిగించడంతోపాటు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, మాట్లాడుతూ కార్తీక మాసం ప్రారంభం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించినందుకు భక్తులకు గ్రామస్తులు సుబ్బిక్షంగా ఉండాలి పాడిపంటలు పండాలి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిత్యం సహకారాలు అందించిన బొంగు సాయిల్, కండెల అశోక్, మిద్దె సాయిల్ షాంబు భోజన్న, అధిక సంఖ్యలో మహిళలుఅధిక సంఖ్యలో మహిళలున్నారు నిత్యం ఆలయ పూజ విధానంకు అందిస్తున్న రావుల సునీతగారికి ధన్యవాదాలు తెలిపారు

# నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరు : ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: నేరనియంత్రణ, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. సిరిసిల్లలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 71 కేసుల్లో తీర్పులు వెలువడగా 82 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు.హత్య కు సంబంధించి 3 కేసులో 5మంది ని%శీ%దితులకు జీవిత ఖైదు,4 కేసులలో 5 మందికి ఐదేళ్ల జైలు శిక్ష, ఒక కేసులో ఒక వ్యక్తికి నాలుగేళ్ల జైలు శిక్ష, 11 కేసులలో 14 మందికి మూడేళ్ల జైలు శిక్ష, రెండు కేసుల్లో ముగ్గురికి రెండేళ్ల జైలు శిక్ష, 26 కేసుల్లో 28 మందికి ఏడాది జైలు శిక్ష, 24 కేసుల్లో 26 మందికి ఏడాదిలోపు జైలు శిక్ష లు పడేలా పోలీసులు వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నామని, క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదని, అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు.జిల్లాలో మద్యం, గంజాయి,దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# అడవులను కాపాడుకుంటేనే మానవమనగడ సాధ్యం



జన్నారం : అమృత్ తెలంగాణ: అడవులను కాపాడుకుంటేనే మానవమనగడ సాధ్యమవుతుందని జన్నారం ఎండిఓ రామ్మోహన్ అన్నారు. బుధవారం జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని కామన్ పల్లి గ్రామం కడెం ప్రధాన కాలువ వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెక్కు గేటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవ్వాల్ గ్రామం నుంచి అక్రమ కలప తరలిపోకుండా ఈ చెక్ గేట్ ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం కామన్ పల్లి గ్రామ ప్రజలకు అడవుల సంరక్షణ జంతు సంరక్షణ పై అవగాహన కలిగించారు.అడవులు విరివిగా ఉంటేనే అందులో జంతు జీవరాసులు క్షేమంగా ఉంటాయన్నారు.. అడవులలో వన్య మృగాలు వన్యప్రాణులు జంతువులు ఉంటేనే జీవవైవిద్యం కొనసాగుతుందన్నారు. అడవులు జంతువుల సంరక్షణ అందరి బాధ్యత కావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఆలీ ఖాన్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్ కామన్పల్లి మాజీ సర్పంచ్ పేరం శ్రీనివాస్, దేవుని గూడా మాజీ సర్పంచ్ గవ్వల శ్రీకాంత్, ఇందన్ పల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ, జన్నారం ఇన్ చార్జి రేంజ్ అధికారి మమత, భరత్ నాయక్ ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం లో పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.......



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,

హైదరాబాద్ నవంబర్ 5 అమృత్ తెలంగాణ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. బిజెపిపి ఎమ్మెల్యే అభ్యర్థి లంక దీపక్ రెడ్డి తరుపున బోరు బండ లో ప్రచారం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, తో కలిసి ప్రచారం లో పాల్గొన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్తిని గెలిపించాలన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉప ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి.



వినతి పత్రం అందజేస్తున్న ఆలూరు మత్స్య కారులు

రాయికల్ అమృత్ తెలంగాణ నవంబర్ 05: మండలం లోని ఆలూరు గ్రామ మత్స్య పారిశ్రామిక ( ముదిరాజ్ ) సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు,సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ,మీడియాతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు,రాయికల్ మండలం ఆలూరు రెవెన్యూ గ్రామ పరధిలో గల కొత్త చెరువులో చేపలు పెంచుకొనుటకు మత్స్య పారిశ్రామిక (ముదిరాజ్) సహకార సంఘం ఏర్పాటు నిమిత్తం.

రాయికల్ మండల ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో దాదాపు 100కు పైగా మత్స్య చేపలు వృత్తిపై ఆధారపడి ఉపాధిపోందే ముదిరాజ్ కుటుంబాలు కలవు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో నుండి, అప్పుడు అదికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుల వృత్తులను ప్రోత్సహించుటలో భాగంగా ప్రత్యేకించి మత్స్యకారులు, (గంగపుత్రులు,ముదిరాజ్ కులస్తులు) వారి కుల వృత్తి పై వారికే అధికారం ఉండేవిధంగా, వేలం పద్ధతి లేకుండ సహకార సంఘాల ద్వారా, ఏ గ్రామపరిధిలో ఉన్న చేరువులు కుంటలైన ఆ గ్రామ పరిధిలోగల మత్స్యకారులకు మాత్రమే చేపలు పెంచుకొనుటకు అవకాశాలు ఉండే విధింగా ఆగ్రామపరిధిలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మాత్రమే అవకాశాలు కలిల్పంబడే విదంగా చట్టాలు రుపొందించబడిన విషయం తెలిసిందే.ఈ పరిస్థితులలను రాయికల్ మండలం ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో గల మత్స్యకారులకు ముదిరాజ్ కులస్తులకు సహకార సంఘం ఏర్పాటు చేయుటకు విజ్ఞప్తి చేయగా నిబంధనలకు అనుగునంగా గ్రామసభ తీర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఉండగా గ్రామస్తులు మత్స్య సహకార సఘం ఏర్పాటు తీర్మాణం ఆమొదించలేక పోవటంతో ఆలూరు మత్స్య కారులు రాష్ట్ర ప్రభుత్వం నుండి కల్పించబడే రాయితీలు చేపనారు (ఫిష్ సీడ్) కల్పన, మరియు ప్రమాద బీమా సౌకార్యలతో పాటు ఇతర సౌకర్యాలు,ఫిషర్ నెట్స్, చేపల విక్రయానికి సంభంధిత వాహనాలు ఏవికూడ సౌకర్యాలు పొందలేక పోతున్నారు.కావున జిల్లా కలెక్టర్ వాస్తవాలను పరిగణలోకి తీసుకొంటు రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా ఆలూరు,రెవెన్యూ ఫిషర్ మెన్ కో ఒపేరా టివ్ సొసైటీ, ఏర్పాటుకు ప్రతిపాదన నివేదించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొన గలరని విజ్ఞప్తి చేశారు

## ప్రజలలో పోలీసు వ్యవస్థ పై ఉన్న గౌరవం పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలి.

విపిఓ విధానం కచ్చితంగా అమలు చేయాలి.
సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి.
పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ,
బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
శిక్షణ తరగతుల ద్వారా నైపుణ్యతను పెంపొందించుకొని స్టేషన్ రికార్డుల నిర్వహణ చేపట్టాలి.
కోర్టు డ్యూటీ విధులు, స్టేషన్ రికార్డులు నిర్వహణ సక్రమంగా చేపట్టాలి
బేల పోలీస్ స్టేషన్ పరిశీలన. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : బుధవారం మహారాష్ట్రతో సరిహద్దుతో గల బేలా పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలపై సిబ్బందిని కేటాయించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసు పట్ల గౌరవం, నమ్మకం, మరియు పోలీసు వ్యవస్థపై ఉన్న పేరు పెరుగుతాయని సూచించారు. ప్రజలను విజిబుల్ పోలీసింగ్ కనబడే విధంగా ప్రతిరోజు ప్రజలతో మమేకమై విధులను నిర్వర్తిస్తూ ఉండాలి. జాతీయ రహదారి ఉన్నందున ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. అదేవిధంగా సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ద్విచక్ర వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. గ్రామాల వారీగా సిబ్బందిని కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. విపిఓ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న ప్రతి ఒక్క అసాంఘిక కార్యకలాపాలు, పూర్తి సమాచారం రాబట్టాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి సమాచారం, గంజాయి రవాణా, గంజాయి పండించడం ఇలాంటి వాటి సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో గ్యాంబ్లింగ్, గేమింగ్ లాంటివి జరగకుండా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో పాల్గొని సిబ్బంది నిశ్నాతులుగా కావాలని ఎలాంటి తప్పులు చేయకుండా రికార్డుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టు కేసుల ప్రస్తుత స్థితిగతులు నేరస్థులకు వారెంట్లు సమన్లు సరైన సమయంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డు ప్రశంసా పత్రాలను బహుకరించి అభినందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ భగ్నం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహారాష్ట్రలోని గాడ్చందూర్ నివాసి ఇమ్రాన్ బాబు షేక్, మరియు ఇచోడకు చెందిన మొహమ్మద్ జాకిర్ ఒక వ్యవస్థీకృత నేర రవాణా రాకెట్లో పాలుపంచుకున్నారు. వీరు ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామాల్లో పశువులను సేకరించి, మొహమ్మద్ ఇమ్రాన్కు చెందిన వాహనం ద్వారా అనంతపూర్ మీదుగా కొచ్చిన్లోని మహేంద్ర త్రిమూర్తి వద్దకు తరలిస్తారు. అక్కడ ఈ ఎద్దులను ఎక్కువ ధరకు విక్రయించేవారు. వారికి సఫాన్ హనీఫ్ సేథ్, అస్లాం, మరియు మెహబూబ్ అలీ ఖురేషి సహాయం చేసేవారు.

సంఘటన వివరాలు

ఇదే క్రమంలో, 03/11/2025 నాడు, మొహమ్మద్ జాకిర్ మరియు షేక్ ఇమ్రాన్ ఇచోడ మార్కెట్ నుండి 16 ఎద్దులను కొనుగోలు చేసి, అదనంగా 3 ఎద్దులను దొంగిలించారు. మొహమ్మద్ ఇమ్రాన్ వాహనంలో వాటిని కొచ్చిన్కు తరలిస్తుండగా, ముందస్తు సమాచారం ఆధారంగా వారిని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు.

తదుపరి చర్యలు

కేసు నమోదు చేయబడింది.

ఈ కేసులో పాలుపంచుకున్న 10 మందిలో 8 మందిని రిమాండ్కు తరలించారు. మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎస్సై నేరడిగొండ

## ఇస్కాన్ హారే కృష్ణ ఆలయం లోకార్తీకపౌర్ణమి వేడుకలు





కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 05: పెద్దాపూర్ లోని ఇస్కాన్ టెంపుల్ లో వందల రకాల నైవేద్యల తో గిరిగోవర్ధన పర్వతం రూపంలో అలంకరించి భగవంతుడికి సమర్పించి, మహా ప్రసాదలను విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులకు,వితరణచేశారు ,కార్యక్రమం లో అభిషేకం, గోపుజా, గిరి గోవర్ధన శీల అభిషేకం, ఆరతి, ప్రత్యేక దివ్య దర్శనం జరిగింది. రాధా కృష్ణ లకు ప్రత్యేక అలంకరణ తో భక్తులకు కనివిందు గా దర్శనం జరిగింది.ఇస్కాన్ నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ కార్తీక దామోదర మాసం లో జరిగిన గిరి గోవర్ధన లీలా దామోదర లీలా గురించి ప్రవచనం ఇచ్చారు,హరినామా కీర్తనలతో అందరూ భక్తులు పరవశించి పోయారు.,ఇట్టి కార్యక్రమం లో వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి హాజరు అయ్యారు

## సంతాప సభ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదిలాబాద్ చైర్మన్ మల్లెపూల నరసయ్యా తో కలిసి పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు




సంతాప సభలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అఖిల్ రెడ్డి లేని లోటు తీరనిది, అందరితో కలిసి ఉండే వ్యక్తి చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరం - కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ అదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి బావమరిది కీర్తిశేషులు గడ్డం అఖిల్ రెడ్డి గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు వారి సంతాప సభ కంది శ్రీనివాస్ రెడ్డి ప్రజా భవన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య గారితో కలిసి పాల్గొని, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... గడ్డం అఖిల్ రెడ్డి లేనిలోటు తిరనిది, ఆయన అందరితో కలిసి ఉండే వ్యక్తి ఒక తమ్ముడిల అందరితో కలిసి ఉండే వ్యక్తి, చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరం వారి కుటుంబానికి భగవంతుడు దైర్యం ఇవ్వాలని తెలిపారు ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కోరుట్లలో అయ్యప్ప మాల ధారణ.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 05: కోరుట్ల అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా 35 మంది అయ్యప్ప స్వాములు దీక్షా మాలాధారణ స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాముశర్మ గారు పంచామృతాలతో మూలమూర్తికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మాలాధారణ చేశారు. దీక్షా నియమాలు పాటిస్తూ శబరియాత్ర చేస్తే సత్ఫలితాలు పొందుతారని తెలిపారు. ఈ నెల 15న ఉత్తర నక్షత్ర వేడుకలు, అయ్యప్ప గిరి ప్రదక్షిణ, 26న సుబ్రహ్మణ్య షష్ఠి, సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ కార్యక్రమాలు ఉంటాయని గురుస్వామి అంబటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామానికి చెందిన పలువురు స్వాములు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత




కథలాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 05:మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీనీ పట్టుకొని, కేసు నమోదు చేసిన ఎస్సై నవీన్ కుమార్ .

## పిఎల్ఆర్ ప్రొడక్షన్ లో " కన్న బిడ్డ ప్రేమ " షార్ట్ ఫిల్మ్ షూటింగ్, గోధురులో





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 05: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో "కన్నబిడ్డ ప్రేమ" అనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ జరిగింది. ఈ షార్ట్ ఫిల్మ్ పిఎల్ఆర్ ప్రొడక్షన్ లో పిఎల్ రెడ్డి నిర్మాతగా దర్శకులు గా శ్రీకాంత్, డిఓపి 5స్టార్ ఎండీ, ఆధ్వర్యంలో జరిగింది,తల్లి దండ్రులను వృద్ధాప్యం లో చూసే విధానాలను, కన్న బిడ్డ ప్రేమ ఎలా ఉంటుంది అనే నేపధ్యంలో కథ నడుస్తుంది అని పిఎల్ఆర్ ప్రొడక్షన్ అదినేత పిఎల్ రెడ్డి తెలిపారు,నటి నటులు, జగిత్యాల,సిరి, వరంగల్ జానుభార్గవి,పెద్దపల్లి,కవిత,కరీంనగర్ శ్రీమతి, చెట్ల జోగేశ్వర్ గౌడ్, ఎడపల్లి వెంకటస్వామి,బండి విజయ్,లక్పతి రెడ్డి, పిఎల్ రెడ్డి,లింగారెడ్డి,విశాల్,సోమ శ్రీనివాస్ గోధూర్ టీవీ చానెల్ నటులు గోపు లలిత, ఇంద్రాల రాజవ్వ, పిప్పరవేణి నర్సవ్వ తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు గోదురు కళాకారులకు నిలయమని ఎలాంటి షూటింగ్ పెట్టుకున్న గోదురు గ్రామ ప్రజల సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తారని, పూర్తి షార్ట్ ఫిల్మ్ గోపు లలిత ఇంట్లో పూర్తి చేయడం జరిగిందని, పిఎల్ఆర్ ప్రొడక్షన్ అధినేత పి.ఎల్.రెడ్డి అన్నారు, సహాయ సహకారాలు అందించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రిలీజ్ డేట్ త్వరలో తెలియజేస్తామని అన్నారు

# వరుసగా కురుస్తున్న వర్షాలతో తడుస్తున్న ధాన్యం కుప్పలు

ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం కుప్పలు తడుస్తున్నాయి. అకాల వర్షానికి కోతకు వచ్చిన వారి పేర్లు మొత్తం ఒరిగిపోయాయి. ఆలేరు పట్టణంలో దాదాపు 60 శాతం నుండి 70 శాతం వరకు వరిచేలు కోసినప్పటికీ, 30% వరకు మల్ల లోనే అలాగే తడిసి కోయకుండా ఉంది. ముందస్తుగా మార్కెట్కు తీసుకొచ్చిన ధాన్యం 60 శాతం కాంటా పెట్టబడింది . వరుసగా వస్తున్న వర్షాల కారణంగా తడిసిన ధాన్యం రైతులు తిరిగి ఆరబెడుతున్నారు. తడిసిన ధాన్యంతో రైతులు కోలుకోలేని పరిస్థితి. భారీ తుఫాను వల్ల దెబ్బ మీద దెబ్బ పడిన పరిస్థితి. పంట చేతికొచ్చిందన్న ధీమాతో ఉన్న రైతాంగానికి, వర్షంతో పంట చేలు దెబ్బతిన్నాయి. కోతకొచ్చిన వరి చేను దాదాపు 30 శాతం నేలపై వాలింది. ఆలేరు వ్యవసాయ మార్కెట్లో గత పది రోజుల నుండి ధాన్యం తీసుకువచ్చి, తగిన విధంగా మ్యాచర్ రాకపోవడంతో వడ్లను ఎండబెడుతూ , కాంటాక్ పెడదామన్న తరుణంలో వారం రోజుల నుండి వర్షం పడడంతో వడ్లు తడిసాయి. తిండి తిప్పలు మానేసి ధాన్యం కొనుగోలు సెంటర్ వద్ద ఉండాల్సిన పరిస్థితి రైతులకు వచ్చింది. ఎన్ని రోజులని, ఎండబోస్తామని ,ఎన్ని రోజులు ఎండ పోసినా రాదని , వడ్లను ఏం డబ్బు వస్తే సత్తా మాకు లేదని ,మైచర్ల తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కంట నీరు పెడుతూ కోరుతున్నారు. వరుస వర్షాల నేపథ్యంలో రైతులకు కవర్లు కప్పిన తడుస్తున్న ధాన్యం వరుసగా వర్షాలు రావడంతో ధాన్యం కుప్పల వద్ద కవర్లు రైతులు కప్పుతున్నప్పటికీ ధాన్యం తడుస్తుంది. మార్కెట్లో రైతుల కోరిన వెంటనే కవర్లు అందజేస్తున్నామని మార్కెట్ అధికారులు చెబుతున్నారు.కుప్పల చుట్టూరా నీరు వచ్చి చేరడంతో చుట్టూ ఉన్న ధాన్యం తడుస్తుంది. జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయి. ఇందులో ఫ్యాక్స్ 150 సెంటర్లు, ఐకెపి 134, మిగతావి రైతు, మహిళ సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్నరు. మ్యాచర్ ఒక పాయింట్ తక్కువ వచ్చిన ధాన్యం కొనుగోలు కాంటాక్ట్ తీసుకోవడం లేదని రైతులు చెప్తున్నారు. ధాన్యం మార్కెట్ తీసుకువచ్చి రైతులు వారం నుండి 2 వారాల వరకు ఉండాల్సి వస్తుందని



వాపోతున్నారు. కోత కోసినప్పుడు , వరి కోత మిషన్ చార్జి,ధాన్యం మార్కెట్కు తీసుకు వచ్చినప్పుడు, ట్రాక్టర్ కిరాయి, వడ్లు రోజుల తరబడి ఎండబోసేందుకు కూలీల చార్జ్ తో మరింత ఖర్చులు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ఖర్చులతో భారమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమతో సంబంధం లేకుండా దన్యం కాంటా పెట్టమని అధికారులను వేడుకున్నప్పటికీ వినడం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ మార్కెట్లో నూతన గోడౌన్స్ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో,ఒక వైపు నుండి పందులు వచ్చి , ధాన్యం కుప్పలపై పడి స్వైర విహారం చేస్తున్నాయని ,ధాన్యం బుక్కుతున్నాయని రైతులు వాపోతున్నారు.కుప్పలు వద్ద తిండి తిప్పలు లేకుండా మార్కెట్లో పడిగాపులు కాస్తున్నామని, ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడు, కొనుగోలు చేయాలని రైతులకు కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సమీక్షిస్తు ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తొదని, ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని ,సంబంధిత మార్కెట్ అధికారులను ,ఏపీఓలకి ఏరోజుకారోజు లెక్కలు అడుగుతూ మార్కెట్లో ధాన్యం కొనుగోలు గురించి ఆరా తీస్తున్నారు. పరస వర్షాలతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

# చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

నకిరేకల్ :అమృత్ తెలంగాణ: శాలిగౌరారం మండలంలోని ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ తన స్వగ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు వాటర్ ప్లాంట్ ను గ్రామపంచాయతీకి అప్పగించినట్లు తెలిపారు. గతంలో కూడా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను, గ్రామం లోని పాఠశాలలకు గేమ్స్ మెటీరియల్ తో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉన్న ఊరును కన్న తల్లీ గా భావించి తాను ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా ముున్ముందు ఎన్నో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అల్లి సైదులు, వివిధ పార్టీల నాయకులు అక్కినపల్లి



శ్రీనివాస్, శ్రీరాములు, శేషరాజు పల్లి రామచంద్రు, చివుట సైదులు, కాంచాని నాగరాజు, రేపాని రాజు, దండంపెల్లి శ్రీనివాస్, శీలం యాదగిరి, నారగోని వీరయ్య, ఇంద్రకంటి శ్రీనివాస్, శీలం వీరయ్య, సూర దుర్గయ్య, అంబటి రమేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి రైతులు విలవిల

మర్రిగూడ :అమృత్ తెలంగాణ: ఆరుగాలం కష్టపడి పండించి చేతికొచ్చిన పంట అకాల వర్షాలతో తమ కండ్ల ముందే ఆగమాగం అవుతుంటే అన్నదాత కన్నీళ్ల పర్యంతమవుతున్నాడు. తన గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక దీనంగా వరుణ దేవుడి వైపు చూస్తున్నాడు. మండల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ కి 22,100 ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేశారు. మండలంలో ప్రధానంగా రైతులు పత్తి పంటనే సాగు చేస్తారు.పత్తి పంటకు దిగుబడి ఎక్కువ రావడానికి రెండు దపాలుగా రైతులు అడుగుపిండిని వేస్తూ ఉంటారు. ఈసారి యూరియా కొరతతో పంటకు యూరియా కంటెంట్ తగ్గడంతో గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సారి దిగుబడి శాతం కూడా తగ్గిందని రైతులంటున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు రైతుకు శాపంగా మారాయి. గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో పత్తి తీయకపోవడంతో చేలల్లోనే పత్తి మొలకెత్తుతున్నాయి. ఇక సీసీఐ కేంద్రాలకు తెచ్చిన పత్తిని కూడా తేమ శాతం ఎక్కువ ఉందన్న సాకుతో పత్తిని కొనుగోలు చేయకపోవడంతో అటు వర్షాలతో పత్తి కరాబై,ఇటు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

కపాస్ కిసాన్ యాప్ తో కష్టాలు

పత్తి కొనుగోలు చేపట్టాలంటే కేంద్ర ప్రభుత్వం ఈ సారి కపాస్ కిసాన్ యాప్ ను తీసుకువచ్చింది. ఆ యాప్ ద్వారానే కొనుగోలు చేపట్టాలని నిబంధనలు పెట్టింది. మండలంలో అధిక శాతం రైతులు నిరక్షరాస్యులే ఉన్నారు.వారికి స్మార్ట్ ఫోన్ లేకపోగా ఉన్న డబ్బా ఫోన్ కూడా సరిగ్గా వాడటం రాదు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ఏ విధంగా చేపట్టాలో అర్థం కాక రైతులు అయోమయంలో ఉన్నారు. కపాస్ కిసాన్ యాప్ ను తొలగించి గతంలో మాదిరిగా కొనుగోలు చేపట్టాలని మండలంలో అధిక శాతం రైతులు కోరుతున్నారు.




పత్తి కొనుగోలు కోసం పడిగాపులు

మండలంలో రెండు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. 1.శ్రీ లక్ష్మీనరసింహ ఆగ్రో కాటన్ మిల్లు(ఎరగండ్లపల్లి ),2.హరిహర కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్(సరంపేట).గత నెల 24న శ్రీ లక్ష్మీనరసింహ కాటన్ మిల్లు ప్రారంభించారు.సరంపేట లో ఉన్న హరిహర కాటన్ మిల్లు ఇంకా ముహూర్తం ఖరారు కాలేదు. ప్రారంభించిన మిల్లులనేమో నేటికీ కొనుగోలు అరకొరగా జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేమ శాతం ఎక్కువ ఉందన్న నేపంతో కొనుగోలు చేయటం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం పత్తి కొనుగోలు చేపట్టాలని రైతులు రోడ్డుపై రాస్తారోకో కూడా నిర్వహించడం జరిగింది. రోజుల తరబడి ట్రాక్టర్లలో పత్తిని తీసుకువచ్చి కొనుగోలు కోసం వర్షంలో సైతం వేచి చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎకరానికి 50 వేల పైనే

మండలంలో అధిక శాతం రైతులు పత్తిని సాగు చేస్తారు.ఒక్కో ఎకరానికి పెట్టుబడి 50 వేలపై ని ఖర్చవుతుంది. ఇక కూలీల ఖర్చులు పోను రైతుకు మిగిలేది పావువంతు. ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు అటు కౌలు కట్టలేక ఇటు పంటకు పెట్టుబడి పెట్టలేక కౌలు రైతులు రోజురోజుకు అప్పుల్లో కూరుకు పోతున్నారు. దానికి తోడు వర్షాల కారణంగా దిగుబడి శాతం కూడా తగ్గడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు.

జోరుగా దళారుల దందా


సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు పత్తి కొనుగోలులో జాప్యం చేస్తుండడంతో దళారుల దందా జోరుగా సాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. తడిసిన పత్తిని స్టోర్ చేసుకోవడానికి కొంతమంది రైతులకు స్థలం లేకపోవడంతో తెచ్చిన పంటను అమ్మటానికి దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇక తెరిచిన ఒక్క సీసీఐ పత్తి మిల్లు కూడా తేమ సాకుతో కొనుగోలు చేయకపోవడంతో దళారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ప్రభుత్వం నిర్ణయించిన 8100 మద్దతు ధర కంటే తక్కువగా క్వింటాకు 5 నుండి 6వేల లోపు కొనుగోలు చేస్తూ,అమాయకమైన రైతులను మోసం చేస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.

పత్తి కొనుగోలు కొనుగోలు చేపట్టాలి

ఏర్పుల యాదయ్య సిపిఐఎం మండల కార్యదర్శి

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు పత్తి కొనుగోలు చేపట్టాలి.వర్షాల కారణంగా తేమశాతం అధికంగా ఉంటుంది. తేమను పరిగణలోకి తీసుకోకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి. అదే విధంగా నూతనంగా తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ తో రైతులు కన్ఫ్యూజ్ అవుతున్నారు. ప్రభుత్వం యాప్ ను వెంటనే తొలగించి గతంలో మాదిరిగా కొనుగోలు చేయాలి.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ



బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హార్ట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!


టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో



ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధించిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com